క్లుప్తంగా

27న బస్సుల వేలం

గుంటూరు రూరల్: నల్లపాడు గ్రామంలోని ప్రభుత్వ మైనార్టీస్ కళాశాలలో ప్రభుత్వ బస్సుల వేలం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు మధ్యాహ్నం 12 గంటలలోగా తమ పేర్లను కళాశాలలో నమోదు చేసుకోవాలన్నారు. ఏపీ07ఎక్స్1963 బస్సు రిజర్వ్ వాల్యూ రూ 2,30,000లు, ఏపీ07టీ1083 బస్సు రూ.2,20,000లు, ఏపీ07ఎస్3324 బస్సు రిజర్వ్ వాల్యూ రూ 55,000గా నిర్ణయించినట్లు తెలిపారు. వివరాలకు నల్లపాడు ఎంబీటీఎస్ పాలిటెక్నిక్ కళాశాలలోని మైనార్టీస్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ సెక్షన్ సీనియర్ అధ్యాపకులు వి.హరికృష్ణ 94900 49518, ఏఎస్ సీహెచ్ సూర్యనారాయణ 94411 12983 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

పూరిల్లు దగ్ధం



కొమ్మూరు(కాకుమాను): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని కొమ్మూరు ఎస్సీ కాలనీలో గురువారం వేకువజామున చోటుచేసుకుంది. గ్రామ రెవెన్యూ అధికారి బోడిమ్మ వివరాల మేరకు. కాలనీకి చెందిన చీదర్ల దేవదానం పూరింటికి తెల్లవారు జామున 3 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మంటలు అంటుకున్నాయి. దీంతో ఇంటిలో నిద్రిస్తున్న దేవదానం ఒక్కసారిగా కేకలు వేయడంతో పక్కింటి వారు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు.ఈ ప్రమాదంలో దేవదానం, తన గేదె గాయపడ్డాయి. అగ్ని ప్రమాదంలో గాయపడి, సర్వం కోల్పోయిన దేవదానం కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5వేలు, 25 కేజీల బియ్యం అందజేశారు. జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రుడికి కొంత నగదు అందజేశారు. గ్రామ సర్పంచ్ గేరా జ్యోతి, పున్నారావు రూ.2వేలు, వీఆర్వో బోడిమ్మ రూ.2వేలు అందజేశారు.

కిట్స్‌లో స్టార్టప్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై శిక్షణ



గుంటూరు రూరల్: స్టార్టప్‌లలో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కారాలతో పాటు విద్యార్థి ఉన్నత స్థితిని పొందటానికి సాట్ అనాలసిస్ ఎంతో ఉపయోగపడుతుందని ఆటమ్స్ గ్రూప్ ఫౌండర్ చైర్మన్ శిగినం అయ్యప్ప అన్నారు. వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహించనున్న స్టార్టప్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్టార్టప్‌లో విజయవంతమైన వ్యవస్థాపకులు, వారి ఉన్నత స్థితికి గల కారణాలు, కృషి, పట్టుదలను వివరించారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, 1,500 మంది విద్యార్థులు, కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపల్ బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, డాక్టర్ జి.మురళి పాల్గొన్నారు.

రైలు కిందపడి దివ్యాంగుడి ఆత్మహత్య

లక్ష్మీపురం: ప్రేమ విఫలం కావడంతో దివ్యాంగుడు బ్రాడీపేటలోని రైల్వే పట్టాలపై ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు. రైల్వే జీఆర్పీ ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... ప్రకాశం జిల్లా రాచర్ల గ్రామానికి చెందిన సనగల నాగేశ్వరరావు (35) కొంత కాలంగా బ్రాడీపేటలోని అంధుల ఆశ్రమంలో ఉంటున్నాడు. అక్కడ పరిచయమైన దివ్యాంగురాలితో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. ప్రియురాలు గత కొన్ని రోజులుగా ఫోన్ ఎత్తకపోవడంతో మనస్తాపంలో నాగేశ్వరరావు బుధవారం బ్రాడీపేటలోని రైలు పట్టాలపై ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన ఆర్పీఎఫ్ పోలీసులు రక్షించి స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. గుంటూరు మీదుగా గిద్దలూరు రైలు ఎక్కించి నాగేశ్వరరావు స్వగ్రామమైన రాచర్ల పంపించారు. నాగేశ్వరరావు గురువారం తిరిగి గుంటూరు వచ్చి బ్రాడీపేట 1/14వ లైనులో అటుగా వచ్చే ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జీఆర్పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చుట్టుపక్కల విచారించగా మృతుడు నాగేశ్వరరావు బ్రాడీపేటలోని అంధుల ఆశ్రమంలో ఉంటున్నట్లు తెలిసింది. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలిపి, జీఆర్పీ పోలీసులు ఆత్మహత్యగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తరలించారు.

30న సినీ సంగీత విభావరి

పాత గుంటూరు: గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ నెల 30న ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్, గీతాంజలి ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏషామ్ మస్తాని–14 పేరుతో సినీ సంగీత విభావరి నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే సంగీత విభావరిలో ప్రముఖ గాయని శ్రీ లలిత, పలువురు గాయకులు పాల్గొని సినీ పాటల్ని ఆలపిస్తారు.

పేదలకు మంచి చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుచరిత

ఎమ్మెల్యేలు కిలారి వెంకట రోశయ్య, మేకతోటి సుచరిత

చేబ్రోలు: పేదలకు మంచి చేయాలన్నదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు మండలం మాచవరం, ములుకుదురు గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష శిబిరాలు జరిగాయి. రెండు శిబిరాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కిలారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో ఎలాంటి సర్టిఫికెట్ కావాలన్నా మండల కార్యాలయాలు చుట్టూ రోజుల తరబడి తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. జగనన్న పాలనలో ఇంటింటికి వెళ్లి, ప్రజల అవసరాలను తెలుసుకొని వారికి సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ములుకుదురులో 589, మాచవరంలో 523 వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీకాంత్ కేదారినాథ్, ఎంపీడీఓ ఎ.శ్రీనివాసరావు, ఎంపీపీ భవనం పద్మలీల, సర్పంచ్ మిక్కిలి యోబు, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరావు, భవనం వంశీరెడ్డి, దాసరి నారాయణరావు, కందుల వెంకట సుబ్బారావు, విద్యాసాగర్, కూచిపూడి భూషణం, తలతోటి ఏసు మణెమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

అప్పాపురం(కాకుమాను): గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. అప్పాపురం గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే సుచరిత మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. ఇప్పటి వరకు రాష్ట్రంలో 99 శాతం ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించి, సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిని వారికి కూడా న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను, ప్రజా ప్రతినిధులను గ్రామాలకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 805 మందికి వివిధ రకాల సర్టిఫికెట్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ, సర్పంచ్ పొందుగుల ఆచారి, కాకుమాను జెడ్పీటీసీ ముజావర షేక్ గుల్జార్ బేగం, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, తెలగాయపాలెం సర్పంచ్ చింతల రాహేలమ్మ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు వింతా రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ వీరయ్య చౌదరి, ఎంపీటీసీ దుడ్డెంపూడి హైమావతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ధ్రువపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ సుబ్బారావు

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

గుంటూరు రూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారని మండల జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం వెంగళాయపాలెంలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ ఇంటూరి పద్మావతి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల సమస్యలు గ్రామంలోనే పరిష్కారమవుతున్నాయన్నారు. ఎంపీడీవో శోభరాణి మాట్లాడుతూ.. గ్రామంలో మొత్తం 400 రకాల సేవలు ఉత్పన్నమవ్వగా వాటిలో 175 కుల ధ్రువీకరణ, 166 మందికి ఆదాయ, 1 పంటసాగు, 43 మందికి ఆధార్ సేవలు, రెవెన్యూ తదితర ధ్రువపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వజ్రశ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ రమేష్, సీఐ బి.శ్రీనివాసరావు, మండల జేసీఎస్ కన్వీనర్ ఎదురుపాక వెంకట్, గ్రామ సర్పంచ్ లలితకుమారి, ఎంపీటీసీ రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో సమస్యలకు శాశ్వత పరిష్కారం



శిబిరంలో మాట్లాడుతున్న పెదనందిపాడు ప్రత్యేకాధికారిణి మనోరంజని

పెదకాకాని: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. పెదకాకాని గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో జెడ్పీటీసీ గోళ్ళ జ్యోతి, సర్పంచి గోళ్ళ స్వరూపరాణిలతో కలిసి ఆయన అర్జీదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీవీ మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, సర్పంచి గోళ్ళ స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి అంగలకుదురు సాంబశివరావు, మండల కన్వీనర్ చాగంటి మురళీమోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో 'జగనన్న సురక్ష'

పెదనందిపాడు: మండల పరిధిలోని కొప్పర్రు, గోగులమూడి, కట్రపాడు గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి మనోరంజని పాల్గొని, ధ్రువపత్రాలు అందజేశారు. కొప్పర్రు సచివాలయ పరిధిలో 760, గోగులమూడిలో 598 మంది అర్జీదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజగోపాల్, అయా గ్రామాల సర్పంచ్‌లు కొమ్మినేని దుర్గాప్రసాదు, సాతులూరి సురేష్, సీహెచ్ నరసింహారావు, తహసీల్దార్ సుభాని, ఏఓ సుధారాణి, వివిధ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. పేదలకు రక్ష

గుంటూరు రూరల్ (ప్రత్తిపాడు): జగనన్న సురక్ష కార్యక్రమంలో పేదలకు రక్షణ అని ప్రత్తిపాడు ఎంపీడీవో రమ్య తెలిపారు. ప్రత్తిపాడులో గురువారం జగనన్న సురక్ష శిబిరంలో గ్రామ సర్పంచ్ వసువర్తి రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సురేష్, ఈఓపీఆర్డీ మోషె, ఎంఈఓ లీలారాణి, వైఎస్సార్ వెలుగు అధికారి సురేష్, డెప్యూటీ తహసీల్దారు సుభాష్, ఎస్సై రవీంద్ర, ఎలక్ట్రికల్ ఏఈ గౌతమ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే మేకతోటి సుచరిత
- అప్పాపురంలో గ్రామ సచివాలయం ప్రారంభం

అప్పాపురం(కాకుమాను): ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలను తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. అప్పాపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటు రైతులు, ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలనే లక్ష్యంతో కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామ సచివాలయాలను తీసుకొచ్చి, కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత దేశ చరిత్రలో ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. సచివాలయం ద్వారా దాదాపు 413 రకాల సేవలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే సుచరిత తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత అప్పాపురం గ్రామ ప్రజలకు వివిధ పథకాల ద్వారా సుమారు రూ.16.50 కోట్లు అందించడంతో పాటు 160 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామాలలో ఇన్ని అభివృద్ధి పనులు చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు కళ్లుండి కబోదిలాగా మాట్లాడడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ, గ్రామ సర్పంచ్ పొందుగుల ఆచారి, తెలగాయపాలెం సర్పంచ్ చింతల రాహేలమ్మ, ఉప సర్పంచ్ వీరయ్య చౌదరి, జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు వింతా రాఘవరెడ్డి, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మెరిగల రవిబాబు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, మండల ప్రత్యేక అధికారి తేళ్ల ప్రేమ కుమారి, పంచాయతీ రాజ్ డీఈ రమేష్‌బాబు, ఏఈ ఆనందరావు, తహసీల్దారు జె.ప్రసాదరావు, ఎంపీడీఓ రామకృష్ణ, ఈఓపీఆర్డీ జవహర్‌లాల్ నెహ్రూ, ఏపీఎం సోమశేఖర్ పాల్గొన్నారు.



అప్పాపురంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

- విద్యాకాంతులతో పేదరికపు చీకట్లు తొలగిస్తున్న సీఎం
- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

గుంటూరు రూరల్: ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలోనే కాదు అక్షరాస్యత శాతంలోనూ దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని శాసన మండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయన స్టడీ మెటీరియల్, యూనిఫాం, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు సరోజిని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడారు. విప్లవాత్మక సంస్కరణలతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సమూలంగా మార్చివేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా తయారు చేసినట్లు చెప్పారు. అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఈ క్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మళ్లీ వైఎస్ జగనే ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి సుపరిపాలన అందించాలని కోరుకుంటున్నట్లు లేళ్ల వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణదేవి, గ్రామ పెద్దలు కుర్రి సాంబిరెడ్డి, లేళ్ల పెద్ద అప్పిరెడ్డి, మున్నంగి సంజీవరెడ్డి, గంగాధరరెడ్డి, గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ షేక్ రోషన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

డ్రగ్స్, ఈవ్‌టీజింగ్‌తో జీవితం నాశనం

గుంటూరు రూరల్: ఈవ్‌టీజింగ్, డ్రగ్స్ తీసుకోవటం వల్ల జీవితాలను నాశనం చేసుకోవటంతో పాటు చట్టపరంగా శిక్షార్హులవుతారని నల్లపాడు ఎస్ఐ నరహరి హెచ్చరించారు. గురువారం బుడంపాడు గ్రామంలోని జీవీఆర్ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో యువజన సమాఖ్య సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, ఈవ్‌టీజింగ్ నివారణ, దిశ అప్లికేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవటంతో మానసిక రుగ్మతలు, బానిసత్వానికి గురవుతారని తద్వారా జీవితం నాశనం అవుతుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్య సాధన దిశగా చదువి, ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వశక్తి, స్టెప్ మేనేజర్ బి.రాధిక, కళాశాల డైరెక్టర్ కరిమున్నీసా, లీగల్ కంప్రొహిబిషన్ అధికారి బి.వాసంతి, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రమేష్‌బాబు, డాక్టర్ కుశల్ కుమార్ పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ నరహరి

సుద్దపల్లిలో సాగునీటి సమస్యకు పరిష్కారం

సుద్దపల్లి(చేబ్రోలు): సుద్దపల్లి గ్రామంలోని భూ సమస్యకు తహసీల్దారు పరిష్కారం చూపారు. సుద్దపల్లి గ్రామానికి చెందిన ఇరువర్గాల రైతుల మధ్య సాగు, మురుగు నీటి కాలువ వివాదం సుమారు 15సంవత్సరాలుగా నడుస్తోంది. సమస్య పరిష్కారం కాకపోగా మరింత జటిలం అయ్యింది. సుద్దపల్లి గ్రామానికి చెందిన సర్వే నంబరు 88లో ఆరుగురు రైతులకు చెందిన మెట్ట భూమి ఉంది. దీనిలో మిర్చి సాగు చేస్తున్నారు. సమీపంలోని చెరువు, కుంట నుంచి ఆరుతడుల కోసం సాగునీరు పెట్టుకోవలసి ఉంది. అధిక వర్షాల సమయంలో పొలాలు ముంపు బారిన పడకుండా బయటకు నీరు పోవటానికి అవసరమైన ఐదు లింకుల కాలువ ఉంది. దీనిని సర్వే నంబరు 88లోని మట్టుపల్లి నాగేశ్వరరావు పూడ్చివేసి దానిని కూడా సాగు చేసుకుంటున్నాడు. దీనిపై పరిసర రైతులు శెట్టిపల్లిలక్ష్మీ నరసయ్య, కంకణాల బ్రహ్మయ్య, మట్టుపల్లి చంద్రయ్య, ఆదినేని నాంచారయ్య, వెలగా విజయబాస్కరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినప్పటికి ఫలితం లేకుండా పోయింది. రైతులు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. ఇటీవల తహసీల్దారుగా బాధ్యతలు తీసుకున్న కేవీ గోపాలకృష్ణ దృష్టికి సుద్దపల్లి రైతులు సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన తహసీల్దారు రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. స్వయంగా గురువారం వివాదస్పద భూమిని సందర్శించారు. ఇరువర్గాలకు చెందిన రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. గతంలో సాగు, మురుగునీటి అవసరాలకు ఉన్న కాలువను పూడ్చిన రైతు మట్టుపల్లి నాగేశ్వరరావును పిలిచి కాలువను తిరిగి పునరిద్ధరించాలని, లేకపోతే చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. దీనితో రైతులు హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా జటిలంగా ఉన్న సమస్యను సున్నితంగా పరిష్కరించటంపై గ్రామస్తులు తహసీల్దారును అభినందించారు.



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు కేవీ గోపాలకృష్ణ

'చలపతి'కళాశాలలో జాతీయ స్థాయి సదస్సు



గుంటూరు రూరల్: నగర శివారులోని లాం నందున్న చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మూడు రోజుల పాటు నిర్వహించనున్న సిగ్నల్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్ అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ఐఈఈఈ ఎస్‌పీఎస్ సమ్మిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య ఇ.శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీప్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాలపై వివరించారు. విద్యార్థులు ఇటువంటి సదస్సులను సద్వినియోగించుకుని సాంకేతికతను పెంపొందించుకోవాలని సూచించారు. మిజోరాం విశ్వవిద్యాలయం ప్రతినిధి డాక్టర్ పీవీ నాగరాజు ఇమేజ్ ప్రాసెసింగ్‌ను వివరించారు. కోడింగ్ డీకోడింగ్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

గుంటూరు రూరల్: నగర శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో నల్లపాడు పోలీసు స్టేషన్ పోలీసులు గురువారం దాడిచేసి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. సీఐ శ్రీనివాసరావు వివరాల మేరకు.. పెదపలకలూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.9,500 నగదు స్వాధీనం చేసుకున్నామమని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి, కోర్టులో జూదరులను హాజరు పరచనున్నట్లు చెప్పారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్‌ల ప్రదానం



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

గుంటూరు రూరల్: ఎన్‌సీసీ విద్యార్థులు దేశభక్తికి, సామాజిక సేవా నిరతికి నిదర్శనమని ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో ఎన్‌సీసీ బాలుర విభాగంలో సర్టిఫికెట్–బి,–సి పరీక్షల్లో నూరు శాతం ఉతీర్ణతలైన 21 మంది కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్మీ ఉద్యోగాల్లో ఇంజినీరింగ్ విద్యార్థులకు అగ్రస్థానంలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్ గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సర్టిఫికెట్‌లను ఎన్‌సీసీ కల్నల్ నీరజ్ కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని తెలిపారు. కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్‌వీ శ్రీనివాసరావు, కళాశాల ఎన్‌సీసీ (యూనిట్–1) బాలుర విభాగ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ డాక్టర్ తారాచంద్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

చేబ్రోలు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు మండలం వెల్లలూరు ఎంపీయూపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మునిపల్లె గ్రామానికి చెందిన వీరమాచనేని హిమతేజ జ్ఞాపకార్థం అతని తల్లి విజయలక్ష్మి రూ.20వేలు విలువచేసే బోధన పరికరాలను గురువారం అందజేశారు. వాటిని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పంపిణీ చేశారు. దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ అంబటి రాఘవయ్య, ఎంఈవో కె.శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం కె.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అభినందనీయం

పెదకాకాని: పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అభినందనీయమని రాష్ట్ర స్మాల్ స్కేల్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి అన్నారు. మండలంలోని నంబూరు డాంగే నగర్‌లో పరిశ్రమల ఏర్పాటుకు చిన్న తరహా పరిశ్రమల శాఖ నుంచి రూ.24 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. ఆ నిధులతో ఏర్పాటు చేసిన తిరుమల ఇంజినీరింగ్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ కంపెనీని గురువారం ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ యువత పరిశ్రమలు స్థాపించి, పారిశ్రామిక వేత్తలుగా రాణించాలన్నారు. చిన్న పరిశ్రమలు స్థాపించుకునే వారిని ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తోందన్నారు. బ్యాంకు నుంచి పొందిన రుణ చెల్లింపులు, లావాదేవీలు సకాలంలో నిర్వహించుకోవడంతో.. మంజూరైన రూ.24 లక్షల్లో రూ.8.50 లక్షల సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. పరిశ్రమలు నెలకొల్పాలనే ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం, చిన్నతరహా పరిశ్రమల విభాగం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇప్పటికే గుంటూరు జిల్లాలో కోట్ల రూపాయలు ఎంఎస్‌ఎంఈ ద్వారా రుణాలుగా మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నంబూరు మాజీ సర్పంచ్ ఉయ్యూరు సీతమ్మ, యూనియన్ బ్యాంకు మేనేజర్ దావల కిరణ్మయి, మాజీ చైర్మన్ కె.సుబ్బారావు, మాజీ సైనికాధికారి పాలపు ప్రసాద్, పరిశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్, శివాలయం ట్రస్టుబోర్డు మెంబరు మందాల జ్యోతి పాల్గొన్నారు.

సరికొత్త ఆవిష్కరణలకే పేటెంట్స్



అతిథి ఉపన్యాసం ఇస్తున్న డాక్టర్ శ్రీరామ్

చేబ్రోలు: సరికొత్త ఆలోచనలతో రూపొందించే ఆవిష్కరణలకే పేటెంట్స్ దక్కుతాయని కోయంబత్తూరులోని ఇంటెల్ ఇన్నోవేటర్, నాస్‌కామ్ ప్రైమ్ అంబాసిడర్ డాక్టర్ శ్రీరామ్ క్రిస్ వాసుదేవన్ అన్నారు. మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్శిటీలో ''ఇంటిలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఇన్ అండ్ అవుట్'' అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అతిథి ఉపన్యాసం గురువారం ఇచ్చారు. విద్యార్థులు నిరంతరం పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. సరికొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు పొందే పేటెంట్స్ దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. రీసెర్చ్ జర్నల్స్ కోసం ప్రయత్నించకుండా విద్యార్థులు పేటెంట్స్‌ను సాధించినట్లైతే వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందుతారని తెలిపారు. ఆయా విభాగాల డీన్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.